## ప్రపంచంలోనే అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీగా యాపిల్!

ప్రపంచంలోనే అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీగా, దశాబ్దకాలంలో తొలిసారిగా యాపిల్ తన అగ్రస్థానాన్ని తిరిగి పొందనుంది. ఐఫోన్ 17 విక్రయాలు బలంగా నమోదవుతుండడం ఇందుకు నేపథ్యం. ఈ ఏడాదే శాంసంగ్‌ను అధిగమించి యాపిల్ నంబర్.1కు చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డాలరు క్షీణత, వాణిజ్య ఉద్రిక్తతలు శాంతించడం వల్ల యాపిల్ విక్రయాలు మరింత పెరుగుతాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ అంటోంది. సెప్టెంబరులో వచ్చిన ఐఫోన్ 17 మోడళ్లకు అమెరికాలోనే కాక, చైనా, భారత్‌ల్లోనూ మంచి ఆదరణ దక్కుతోంది. ప్రజలు పాత మోడళ్ల నుంచి అప్‌గ్రేడ్ కావడానికి ఇష్టపడుతున్నం దున, అమెరికా-చైనా మార్కెట్లలో రెండంకెల వార్షిక


www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 28 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 91 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-




### ప్రపంచానికే ఆదర్శం
## మన యువత

- వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ
- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు

# భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక



- సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది
- స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రాకెట్ ఫ్యాక్టరీ కావడం విశేషం
- భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక
- “ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుంది
- సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది
- వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం

**స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీ.. పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్

తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. హైదరాబాద్ రావిర్యాలలోని స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధాని తన చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీ స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ ఇది. ఈ ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్చువల్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ముందుగా స్కైరూట్ బృందానికి అభినందనలను తెలిపారు. అంతరిక్ష రంగంలో ఇది ఒక గొప్ప మైలురాయి అని కొనియాడారు. భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక అని వ్యాఖ్యానించారు. భారత అంతరిక్ష రంగంలో భవిష్యత్తులో మరిన్ని - మిగతా3లో



## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఆన్‌లైన్ కంటెంట్‌కు జవాబుదారీతనం తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు
- సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు
- యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా వివాదంపై విచారణ
- వినియోగదారుల కంటెంట్ నియంత్రణపై కేంద్రానికి ఆదేశాలు




## ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు

పదవుల ఆక్షన్, బలవంతపు విత్‌డ్రాల్స్‌పై ఎన్నికల సంఘం సీరియస్

# అసలు యుద్ధం 2028లో ఉంటుంది

- కేసీఆర్ మళ్లీ సీఎం అవ్వడం ఖాయం
- కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయటపెడుదామని పిలుపు
- బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ
- వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారు
- కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్

రాజకీయాల్లో గెలుపోటములు సహజ మని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపో యారని ఆయన గుర్తుచేశారు. అసలు యు ద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాం గ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయటపెడుదామని పిలుపునిచ్చారు. కల్వ కుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్ర మంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా - మిగతా3లో



# పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

- సిగాచీ ఫార్మా పేలుడు ఘటనపై పోలీసుల దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం
- ఇంత పెద్ద ఘటనకు డీఎస్పీతో దర్యాప్తా అని ప్రశ్నించిన సీజే
- ఇప్పటివరకు నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి
- పూర్తి నివేదికతో హాజరు కావాలని దర్యాప్తు అధికారికి ఆదేశం
- తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

**54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు**

హైదరాబాద్

సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై - మిగతా3లో

### ఇండస్ట్రియల్ పాలసీలో కుంభకోణానికి
## ఆస్కారమే లేదు



బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు.. పాలసీ మార్చేది లేదు

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

- సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సస్పెండ్
- 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు
- ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం
- గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం
- 8 వారాల్లో ముగించాలని టీజీపీఎస్సీకి ఆదేశం




హైదరాబాద్

2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం జారీ చేసింది. 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ - మిగతా3లో



# సిద్ధూ, డీకేలతో మాట్లాడతాం

- “త్వరలోనే కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి ముగింపు పలుకుతాం
- ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తాం
- ఆ మీటింగ్ కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కే శివకుమార్‌ను కూడా పిలిచి వారితో చర్చిస్తాం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

# భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక

-మొదటిపేజీ తరువాయి

ఘనతలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కైరూట్ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లిన స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేశారు. వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. భారత అంతరిక్ష రంగంలో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామ న్నారు. స్పేస్ సెక్టార్‌లో కో–ఆపరేటివ్, ఎకో సిస్టమ్?ను తీసుకువచ్చామన్నారు. జన్ జీ అనుకున్నది సాధించేలా ప్రభుత్వం సహకరిస్తుందని వివరించారు. అంతరిక్ష రంగంలో ఇస్తున్న మద్దతు వల్లే స్టార్టప్‌లు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇలా ప్రైవేటు రంగంలోనూ అంతరిక్ష సంస్థలు పుట్టుకొస్తున్నాయని చెప్పారు. “జన్‌జీ ఇంజినీర్లు, జన్ జీ డిజైనర్లు అవకాశాలు అందుకోవాలి. జన్‌జీ కోడర్స్, జన్ జీ సైంటిస్టులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి. ప్రైవేటు స్పేస్ టాలెంట్ మొత్తం ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు భారత స్పేస్ టెక్నాలజీ గమ్యస్థానంగా మారింది. భారత్‌లో అంతరిక్ష రంగ నిపుణులకు కొదవలేదు. భారత్‌లో నాణ్యమైన మ్యానుఫాక్చరింగ్ వ్యవస్థ ఉంది. మన దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే విధానాలు ఉన్నాయి. వేర్వేరు



రంగాల్లో పుట్టుకొచ్చిన స్టార్టప్‌లు విజయం సాధించాయి. ఎన్నో క్లిష్ట సమస్యలకు మన జన్ జీ పరిష్కారం చూపుతోంది. భారత జన్ జీలో ఎంతో క్రియేటివిటీ, పాజిటివిటీ ఉంది. భారత జన్ జీ ప్రపంచ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న నగరాలు, గ్రామాల నుంచి కూడా స్టార్టప్‌లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో కొత్తగా 1.50 లక్షల స్టార్టప్‌లు నమోదు అయ్యాయి.” – నరేంద్ర మోదీ, ప్రధాని స్పేస్ రంగంలో ప్రైవేట్ సంస్థలను కేంద్రం ప్రోత్సహిస్తోంది : అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలను కేంద్రం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్‌ను స్కైరూట్ రూపొందించిందన్నారు. స్టార్టప్‌లకు కేంద్రం ఇస్తున్న సహకారానికి స్కైరూట్ విజయం ఒక ఉదాహరణ అని కొనియాడారు. స్పేస్ టెక్నాలజీలో భారత మేధస్సు, నైపుణ్యాన్ని మరోసారి చాటారని తెలిపారు. భారత యువతరం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. 2047లో చేపట్టే మూన్ మిషన్, గగన్‌యాన్‌కు అందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శుభాంశుశుక్లా అంతరిక్షంలో 18 రోజులు గడిపి కొత్త చరిత్ర సృష్టించారని కిషన్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుభాంశు శుక్లా ప్రయాణం ఎందరో విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చిందన్నారు. చంద్రయాన్–3 భారత అంతరిక్ష రంగంలో గొప్ప మైలురాయి అని కొనియాడారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. ఆదిత్య ఎల్–1, నిసార్ ప్రయోగాలు ఇస్రో ఘనతలకు నిదర్శనమన్నారు. ఒకేసారి 400 ఉపగ్రహాలు పంపిన ఘనచరిత్ర ఇస్రో సొంతమన్నారు. యువ శాస్త్రవేత్తలకు కావాల్సినంత ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఇస్తోందని చెప్పారు. భారత స్పేస్ ఎకానమీ రూ.70,000 కోట్లు దాటిందని వివరించారు. 2030 నాటికి మన స్పేస్ ఎకానమీ రూ.4 లక్షల కోట్లు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పనులు మొదలు

**ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయా లతో ముందుకు వెళుతుందా, వెనక్కి వెళుతుందా.. అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు విద్యుత్తు రంగ నిపుణుల నుంచి తీవ్ర ఆశ్చర్యం, అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి.నిర్ణయాలపై చర్చ మొదలైంది. రాష్ట్రంలో ఏటికేడాది పెరుగుతున్న విద్యుత్తు డిమాం డ్, అలాగే రాబోయే పదేండ్లకు ఎంత కరెం టు అవసరం, ఎంత ఉత్పత్తి అవసరమనేదానిపై క్యాబినెట్ భేటీలోచర్చించి, అధికారులు తయారుచేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను చూసిన తరువాత రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యు త్తు ప్లాంట్‌ను నిర్మించాలని, అలాగే పాల్వంచ, మక్తల్‌లలో థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలనే నిర్ణయాలపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తంఅవుతోంది.ఇప్పటికే ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి వస్తున్న కాలుష్యం, గుట్టలకొద్దీ పోగవుతున్న బూడిదను ఏం చేయాలో తెలియక అధికారులు అల్లాడుతుండగా.. మరిన్ని థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ఆలోచనపై విద్యుత్‌రంగ నిపుణుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి థర్మల్ విద్యుత్తు కన్నా.. రెన్యూవబుల్ (పునరుద్ధరణీయ) ఇంధన వనరుల ఉత్పత్తి, వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం అనేక రకాల పథకాలను అమలులోకి తీసుకొస్తోంది. పర్యావరణానికి విఘాతం కల్గించే థర్మల్ విద్యుత్తును మెల్లగా తగ్గిస్తూ.. సౌర, పవన, జల విద్యుత్తులపై దృష్టి సారించేలా మార్గదర్శకాలను కూడా కేంద్రం జారీచేసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం క్యాబినెట్ సమావేశంలో ఇందుకు అనుగుణంగా.. 3,000 మెగావాట్ల సౌర విద్యుత్తు కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండ ర్లు పిలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.అలాగే కొత్తగా 2,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్‌ను కొనుగోలుకు వీలుగా టెండర్లు పిలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనితోపాటు రాష్ట్రం లో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా.. ఆసక్తిచూపే కంపెనీలను అవసరమైన భూమి, నీటిని కేటాయించాలనికూడా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుని ప్రకటించారు. ఈ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ముందుగా మన డిస్కంలకే అమ్మాలనే షరతుపైకూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితోపాటు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా.. రాష్ట్రంలో కొత్తగా స్థాపించే పరిశ్రమలు వాటి అవసరాలమేరకు సొంతంగా (క్యాప్టివ్) ఉత్పత్తి చేసుకు నేందుకు వీలుగా వెంటనే అనుమతులు ఇవ్వాలనికూడా నిర్ణయం తీసుకోవడం గమనార్హం.నిజానికి ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న థర్మల్ విద్యుత్తు



కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి పీఎల్‌ఎఫ్ (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్)ను మెల్లమెల్లగా తగ్గిస్తూ వస్తున్నారు. సౌర, జల, వాయు విద్యు త్తు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఇలా థర్మల్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. తెలంగా ణ జోన్‌కో ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 5580 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాలున్నాయి. 2023– 24లో 79.64 శాతం పీఎల్‌ఎఫ్‌తో విద్యుత్తును ఉత్ప త్తి చేయగా.. 2024–25లో 65.01 శాతం పీఎల్‌ఎఫ్‌తో థర్మల్ విద్యుత్తు ప్లాంట్ల లో ఉత్పత్తిని చేశారు.అదే 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (నవంబర్ 13 నాటికి) కేవలం 56.03 శాతం పీఎల్‌ఎఫ్‌తోనే థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తుండటం గమనార్హం. పైగా యాదాద్రి థర్మల్‌లో మరో మూడు యూనిట్లు (2400 మెగావా ట్లు) వచ్చే సంవత్సరం నాటికి పూర్తిగా అందుబాటులోకి రా నుంది. దీనికితోడు ప్రైవేటు థర్మల్ ప్లాంట్ల నుంచి, అలాగే కేంద్రం నుంచి మనకు వస్తున్న థర్మల్ విద్యుతు ఉండనే ఉంది.ఇదీ కాకుం డా.. సింగరేణి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద మూడో యూనిట్ (800 మెగావాట్లు) పనులుకూడా ప్రారంభం అయ్యాయి. ఒకవంక థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్‌ఎఫ్) శాతాన్ని తగ్గిస్తూ... ఉత్పత్తిని తగ్గిస్తూనే.. మరోవంక కేంద్రం రెన్యూవబుల ఎనర్జీపై మార్గదర్శకాలను ఉటంకిస్తూ.. సౌర, వాయు, జల విద్యుత్తు ఉత్పత్తి, వినియోగంపై ఫోకస్ పెట్టామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు కొత్తగా థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ఆలోచన చేయడం విద్యు త్తు రంగ నిపుణులు, రాజకీయ విశ్లేషకుల అసంతృప్తికి కారణమవుతోంది.సౌర విద్యుత్తు పగటిపూట ఉత్పత్తి అవుతుందని.. రాత్రిపూట, డిమాండ్ ఉన్నప్పుడు ఎలా అనే అనుమానాలకు పరిష్కారం చూపింది.. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్‌ఎస్). మంగళవారమే తెలంగాణ జోన్‌కో ఆధ్వర్యంలో 750 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్తును నిల్వచేసి డిమాండ్ ఉన్నప్పుడు వాడుకునేలా గ్లోబల్ టెండర్లనుకూడా పలిచింది. అలాగే సింగరేణి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మందమర్రిలో ఒక మెగావాట్ సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్‌ఎస్) నిర్మాణం పూర్తయ్యింది. రెండు రోజుల్లో దీనిని ప్రారంభించనున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇలాంటి బీఈఎస్‌ఎస్ లను ఏర్పాటు చేస్తామని సింగరేణి ప్రకటించింది. అంటే ఇంతవరకు లేని విధంగా సౌలభ్యం మనకు అందుబాటులోకి వచ్చింది.ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 5,580 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తున్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి వస్తోన్న బూడిదను ఏం చేసుకోవాలో అర్థంకాక.. అధికా రులు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో సుమారు 10 కోట్ల మెట్రిక్ టన్నుల బూడిద పేరుకుపోయిందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మరిన్ని థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలని క్యాబినెట్‌లో తీర్మానించడం.. పైగా అసలే బొగ్గు లేని మక్తల్ లాంటి ప్రదేశాల్లో థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై అధ్యయనం చేయాలనే క్యాబినెట్ నిర్ణయం వెను క ఏం జరిగి ఉంటుందనే ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. పర్యావరణహితమైన రెన్యూవబుల్ ఎనర్జీ, అలాగే గ్రీన్, క్లీన్ ఎనర్జీపై మంచి నిర్ణయాలు తీసుకున్నారని అందరూ అనుకున్నారు. కానీ.. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యు త్తు కేంద్రంతోపాటు.. పాల్వంచతోపాటు బొగ్గు గనులతో ఎలాం టి సంబంధంలేని మక్తల్‌లో థర్మల్ విద్యు త్తు కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కూడా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం విస్మయం. రాష్ట్రంలో పరిస్థితులు సౌర, పవన, హైడ్రో, పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి అనుకూలంగా ఉండగా.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకున్న క్యాబినెట్.. మరోవైపు పర్యావరణానికి విఘాత కల్గిస్తున్న, ఇప్పటికే కోట్ల మెట్రిక్ టన్నుల బూడిద నిల్వలను మనకు మిగిల్చిన థర్మల్ విద్యుత్తు కేంద్రాలను కొత్తగా నిర్మించాలనే నిర్ణయం తీసుకోవడంతో.. ప్రభుత్వం ముందుకు వెళుతుందా.. వెనక్కి వెళుతుందా.. అనుమానాలు కలుగుతున్నాయి.

# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

తీర్పును ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును పిటిషనర్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. సింగిల్? బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది.

గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. 2019 అక్టోబర్ 24న చేపట్టిన గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ 2 జవాబు పత్రాల్లో వైట్ నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ చేసిన పార్ట్ బీ పత్రాలను మూల్యాంకనం చేయడం చెల్లదని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల్లో పేర్కొంది.

**8 వారాల్లో ముగించాలని టీజీపీఎస్సీకి ఆదేశం**

ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ వాటిని పక్కన పెట్టకుండా మూల్యాంకనం చేయడం చెల్లదని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా చేసిన మూల్యాంకనం ఆధారంగా చేపట్టిన నియామకాలు చెల్లవని రద్దు చేస్తూ మరోసారి మూల్యాంకనం చేసి అర్హుల జాబితాను విడుదల చేయాలని జస్టిస్ నగేశ్ భీమపాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా 8 వారాల్లో ముగియాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ అప్పీలు దాఖలు చేశారు. ఎంపికైన అభ్యర్థులు నష్టపోయేస్థితి : కాగా ఈ అప్పీలు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సరిగ్గా లేవని దీనివల్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని వాదించారు. డబుల్ బబ్లింగ్, వైట్?నర్ వినియోగం అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నీ పరిగణలోకి తీసుకొని టీజీపీఎస్సీ నియామక ఉత్తర్వులు జారీ




చేసిందన్నారు. 2019లో ఎంపికైన అభ్యర్థులు ఇప్పుడు వివిధ హోదాల్లో ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల వల్ల వాళ్లందరికీ నష్టం జరుగుతుందన్నారు. అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**చెరిపివేతలున్నా సమస్య లేదు**

2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేశారు. 2016లో మరికొన్ని పోస్టులు కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ కేటగిరీల కింద మొత్తం 1,032 పోస్టులకు 2016 నవంబరులో పరీక్షలు నిర్వహించారు. కొంత మంది అభ్యర్థులు వైట్?నర్ ఉపయోగించారని మరికొంత డబుల్ బబ్లింగ్ చేశారని 2017లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. సాంకేతిక కమిటీ హైకోర్టుకు కొన్ని సూచనలు సమర్పించింది. దాని ప్రకారం ఓఎంఆర్ షీట్ లోని పార్ట్ ఏ లో వ్యక్తిగత వివరాలు, బుక్ లెట్ నెంబరుకు సంబంధించి చెరిపివేతలున్నా సమస్య కాదని తెలిపింది.

**6 పిటిషన్లు దాఖలు**

పార్ట్ బీలో 150 ప్రశ్నల విషయంలో వైట్?నర్ వాడినట్లు గుర్తిస్తే ఆ జవాబులను పరిగణలోకి తీసుకోవద్దని సాంకేతిక కమిటీ సూచించింది. దీని ఆధారంగా మూల్యాంకనం చేసి 2019 అక్టోబరులో అర్హుల జాబితా ప్రకటించి నియామకపత్రాలిచ్చారు. ట్యాంపరింగ్ జరిగినా మూల్యాంకనం చేసి అర్హులను ఎంపిక చేశారంటూ మళ్లీ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక నియామకాలు రద్దు చేస్తూ ఈనెల 17వ తేదీన తీర్పు వెలువరించారు.

## ఇండస్ట్రీయల్ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదు

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్

ఇండస్ట్రీయల్ పాలసీపై కొంత మంది అసత్య ప్రచారం చేస్తున్నా రని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యా నించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పు కొచ్చారు. గురువారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్‌ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు**

తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు. “ ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది” అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

## పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. “ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు” అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించా లని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శ కత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

## అసలు యుద్ధం 2028లో ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు

హైదరాబాద్: పంచాయితీ ఎన్నికల వేల రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పదవుల ఆక్షన్, బలవంతపు విత్‌డ్రాల్స్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసింది. అన్‌కాంటెస్టెడ్ ఫలితాలపై రూల్ 15 దుర్వినియోగం నివారించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి విత్‌డ్రా సమయంలో అభ్యర్థుల నుంచి రెండు డిక్లరేషన్లు తప్పనిసరి. ఒక్క అభ్యర్థి మిగిలితే ఆర్‌ఓ వెంటనే ఫామ్– ఎక్స్ సిద్ధం చేయాలి. ఆర్వో పంపిన సమాచారం డీఈఏ అదేరోజు ధృవీకరించాలి. వేలం/బెదిరింపు ఆధారాలు ఉంటే ఫలితాన్ని ఆర్వో తాత్కాలికంగా నిలిపేయాలి. నిబంధనలు అతిక్రమిస్తే పంచాయతీ ఎన్నికలను రద్దు చేయాలి అని ఆదేశాల్లో స్పష్టం చేసింది. అన్‌కాంటెస్టెడ్ ఫలితాలు స్వచ్ఛమైనవి అని నిర్ధారించినప్పుడే ప్రకటించాలని.. మొత్తం ప్రక్రియను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఎస్ఈసీ పేర్కొంది.

# అంబేద్కర్, పూలే జాతీయ అవార్డు అందుకున్న డా జేరిపోతుల పరశురామ్




**సామాన్యుడి అస్త్రం జనగామ** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీ అంబేద్కర్ ఆడిటోరియంలో పూలే అంబేద్కర్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి పి వి రత్నం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్టం జనగామ పట్టణానికి చెందిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశు రామ్ కు అంబేద్కర్ పూలే అవార్డు అందుకున్నారు డా జేరిపోతుల పరశురామ్ విద్యార్థి, యువజన, వికలాంగుల, దళిత సంఘాలలో ఎన్నో పదవులు పోందారు. వారి హక్కుల కోసం ఏన్నో ఉద్యమాలు చేశారు, కళా వేదిక అభివృద్ధి సంస్థ స్థాపించి బాలల హక్కుల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. వయోజన విద్య, బాల కార్మికుల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలచే ఎన్నో అవార్డులు అందుకున్నారు. 2016 లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సంఘాన్ని స్థాపించి అర్బీఐ స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పల్లె నుండి ఢిల్లీ వరకు ఎన్నో యాత్రలు చేసి ఢిల్లీ లో 23 సార్లు ధర్నా నిర్వహించి 18 మంది పార్లమెంట్ సభ్యులతో పార్లమెంట్ లో మాట్లాడించిన గొప్ప ఉద్యమకారుడు పరశురామ్ సామాజిక కార్యక్రమాలను గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు ను బీహార్ మాజీ మాజీ ముఖ్యమంత్రి జీతిన్ మాజీ మంత్రి పి వి రత్నం మారప్ప చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు పరశురామ్ మాజీ పార్లమెంట్ సభ్యులు రవీంద్ర నాయక్ సమక్షంలో అవార్డు ప్రదానం చేశారు.


# బీసీలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తాం అగ్రవర్ణల పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



**సామాన్యుడి అస్త్రం జనగామ** బీసీల కోసం పాటుపడే ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉదరి సతీష్ ముదిరాజ్ టీఆర్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ జిల్లా: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్తాలని టీఆర్పీ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్ ముదిరాజ్ అన్నారు, బీసీలను వరుసగా మోసం చేస్తూ బలహీనమైన జీవోలను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి,రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలో ధర్నాలు అంటూ బీసీల సమయం వృధా చేస్తూ ఢిల్లీకి అఖిలపక్ష నాయకులను తీసుకపోకుండా బీసీలను రాజకీయ అవకాశాలు రాకుండా చేస్తూ గతంలో ఉన్న 20 శాతాన్ని కూడా 17% కుదించిన కాంగ్రెస్ పార్టీ సర్కార్ కు బుద్ధి చెప్పాలని జీవోలను గవర్నర్ వద్దనే పెండింగ్లో ఉండేలా చూసిన బిజెపి పార్టీ ఆ రెండింటికి మద్దతుగా నిలిచిన మౌనం పాటించిన పార్టీలకు రానున్న సంస్థ ఎన్నికల్లో ఓడగోట్టాలని ఆయన అన్నారు, 42% రిజర్వేషన్ కాంగ్రెస్ ఇచ్చిన హామీల మాటలు కేవలం నీటి మాటలుగా మిగిలిపోయాయని ,అమలు చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వం లో లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సమాజం తమ శక్తిని చూపించి తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడే తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకత్వాన్ని గెలిపించాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టీఆర్పీ పట్టణ అధ్యక్షులు గడ్డం కృష్ణ, జిల్లా యూత్ అధ్యక్షులు మంద దిలీప్, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సంతోష్, జిట్టబోయిన నరేష్ , రాజు,మహేష్, రాజేష్, కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ నియామకాన్ని బీసీ ల పక్షాన వ్యతిరేకిస్తున్నాం

**సామాన్యుడి అస్త్రం జనగామ** శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ నియామకాన్ని బీసీ ల పక్షాన వ్యతిరేకిస్తున్నాం అధికారం లోకి వచ్చిన వెంటనే బీసీ లకు అన్ని రంగాలలో 42% రిజర్వేషన్ కల్పిస్తమన్నా కాంగ్రెస్ ప్రభుత్వం, రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీ లకు ద్రోహం చేస్తున్నప్పటికి కాంగ్రెస్ లో వున్నా బీసీ మంత్రుల నుండి ఎలాంటి స్పందన లేదు, మిమ్మల్ని బీసీ సమాజం ఎప్పటికి క్షమించదు కాంగ్రెస్ పార్టీ లో ఎంతో మంది గొల్ల కురుమల నాయకులు ఎన్నో ఏండ్ల నుండి పార్టీ కోసం కష్టపడుతున్న వాళ్ళను కనీసం గుర్తించకపోవడం అనేది, కాంగ్రెస్ పార్టీ లో బీసీ నాయకులకు వున్నా స్థానం ఏంటో వాళ్లకు దక్కుతున్న గౌరవం ఏంటో తేటతేల్లం అయిపోయింది ఇవన్నీ పట్టించుకోకుండా, దేవాదాయ శాఖ మంత్రిగా బీసీ నాయకురాలు ఉన్నప్పటికీ, బీసీ లలో అతి ముఖ్యంగా గొల్ల కురుమల కు ఆరాధ్య దైవంగ పేరు గాంచిన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గా గొల్ల కురుమలకు కాకున్నా, కనీసం బీసీ సామాజిక వర్గాలకు ఇవ్వకుండా మరోసారి రెడ్డి సామజిక వర్గానికి చెందిన వాళ్ళని నియమించడం బీసీ వర్గాల ప్రజలకు చాలా బాధాకరమైన విషయం విటాన్నింటి దృష్ట్యా బీసీ లకు జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ చైర్మన్ నియామకాన్ని కండిస్తున్నాం. అదే విధంగా బీసీ లను శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గా నియమించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాంచెరుకూరి మౌనిక యాదవ్ టీఆర్పీ అధ్యక్షురాలు జనగామ జిల్లా



# డిసెంబర్ 4 2025 ప్రెస్టన్ గ్రౌండ్ లో క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయండి

**సామాన్యుడి అస్త్రం జనగామ** రెవరెండ్ . పాస్టర్ జి. నర్సింగరావు క్రిస్మస్ వేడుకల కమిటీ అధ్యక్షులు జనగామ పట్టణంలోని డిసెంబర్ నెల 4వ తారీఖు జనగామ పట్టణ క్రిస్మస్ వేడుకల జయప్రదం చేయాలని క్రిస్మస్ వేడుకల అధ్యక్షులు రెవరెండ్ జి నర్సింగరావు పాస్టర్ అన్నారు నాలుగో తారీఖు బేస్తవారం ప్రెస్టన్ గ్రౌండ్ లో సాయంత్రం 6 గంటలకు క్రిస్మస్ వేడుకలు జరుగుతాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రెవరెండ్ డాక్టర్ పాల్ ఇమ్మానుయేల్ క్రైస్ట్ టెంపుల్ విజయవాడ వారు స్వస్థత వరములు మరియు ఇంటర్నేషనల్ సువార్తికులు వస్తున్నారు కావున పట్టణ పుర ప్రముఖులు మరియు సంఘ పాస్టర్లు సంఘ విశ్వాసులు మరియు జనగామ పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ వేడుకలకు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అద్భుతమైన క్యాండిల్ సర్వీస్ కేక్ కటింగ్ ఉంటుంది కావున జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వేడుకల కార్యదర్శి పాస్టర్ ఎం జేమ్స్ డేవిడ్ ట్రెజరర్ మేకల ఎస్ పాదం పాస్టర్ నీలం ఫ్రాన్సిస్ సీనియర్ పాస్టర్ మురికిపూడి యుసిబిసి రెవరెండ్ డా బాబురావు సీనియర్ పాస్టర్, నల్ల జాన్ పాస్టర్ సామ్సన్, పాస్టర్ శైలేష్ పాస్టర్ రాజశేఖర్ దామెర జేమ్స్, గాదర వెంకటేశం, పశుల యెబెల్, రావెల రవి జోగు ప్రకాష్ నిర్మల రాజరత్నం,అబ్రహం లింకన్, బోట్ల నర్సింగరావు, వడ్డేపల్లి బ్లెస్సింగ్స్ టన్,రోడ్డ సాల్మన్రాజు తదితరులు పాల్గొన్నారు



## నెల్లుట్ల సర్పంచ్ బరిలో నల్ల రాహుల్



**సామాన్యుడి అస్త్రం జనగామ** మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు ప్రియ శిష్యుడుగా పేరు నెల్లుట్ల గ్రామానికి చెందిన నల్ల రాహుల్ బిఆర్ఎ స్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించాడు.పార్టీకి, మాజీ ఎమ్మెల్యే డా. తాటి కొండ రాజయ్య కి వీర విధేయుడిగా, ప్రియ శిష్యుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, యువతకు స్ఫూర్తిదాయకంగా గ్రీన్ నెల్లుట్ల సేవా సంస్థతో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు, విద్యార్థి దశ నుండి విద్యార్థి సమస్యల పై ఎన్నో పోరాటాలు నిర్వహిస్తూ వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు. అనునిత్యం ప్రజా సమస్యలపై తన వంతుగా ప్రశ్నించే గొంతుగా నెల్లుట్ల గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. పవిత్రమైన న్యాయ వ్యవస్థలో న్యా యవాదిగా కొనసాగుతున్నారు.నెల్లుట్ల గ్రామ యువత, నెల్లుట్ల గ్రామ ప్రజలు ఇలాంటి యువ నాయకులను ఎన్నుకోవాలని గ్రామ అభివృద్ధికి పాల్పడాలని కోరుకుంటున్నారు. పార్టీలకతీతం గా, కులమతాలకు అతీతంగా అందరితో కల్మషం లేకుండా ప్రేమ పూర్వకంగా కలిసిపోయే యువ నాయకులను ఎన్నుకోవాలని గ్రామ ప్రజలు భా విస్తున్నారు.

## కడియం శ్రీహరిని కలిసిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన లకావత్ ధన్వంతి ని ఎమ్మెల్యే కడియం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు, జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పోవాలని తెలిపారు. జిల్లాలో పార్టీ పటిష్టానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామం నుండి మాజీ వైస్ ఎంపిపి కొండబోయిన కిరణ్ కుమార్, కొండబోయిన కేకే రాములు, నర్సిరెడ్డి తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చెక్ డ్యాంను పేల్చేసింది ఇసుక మాఫియానే..

మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు

తక్షణం ఈ చెక్ డ్యాం పేల్చివేత కి కారణమైన వారి మీద చర్యలు తీసుకోవాలి.

కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనీస ఆలోచన విధానం లేదు.

జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు.



**అస్త్రం కరీంనగర్:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల మానేరు వాగులో చెక్ డ్యాం ముమ్మాటికీ పేల్చివేతే..ఆదారాలతో సహా మీడియాకి వివరిస్తా అని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అవగాహన లేమితో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు..రైతులకి నష్టం జరిగేలా వ్యవహరించిన ఇసుక మాఫియా మీద ఇంత వరకు చర్యలు తీసుకోలేదు..రైతుల పక్షాన వారికి ఎల్లవేలలా మా యువనాయకుడు శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూ, ఎల్లవేలలా అందుబాటులో ఉంటారని రైతులు అదైర్య పడవద్దని వారు అన్నారు. ఇష్టం వచ్చినట్టు ప్రెస్ మీట్లు పెట్టడం కాదు ప్రణవ్ ఇసుక మాఫియా మీద కాంగ్రెస్ ప్రభుత్వం డీ ఈ,ఏ ఈ ఇచ్చిన కంప్లైంట్ కి ఇంతవరకు ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేయలేదు తక్షణం ఈ చెక్ డ్యాం పేల్చివేత కి కారణమైన వారి మీద చర్యలు థీస్కొని రైతులకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు. .జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న కేడిసీసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ ,జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ అధ్యక్షులు కేఎల్ఎన్ స్వామి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు టీం సభ్యులను సన్మానించారు






**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ అధ్యక్షులు కేఎల్ఎన్ స్వామి జనగామ అమ్మ ఫౌండేషన్ ఆఫీస్ సంజయ్ నగర్ లో జరిగిన కార్యక్రమానికి విచ్చేసి జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ వంగ భీమ్ రాజ్ ని మరియు టీం సభ్యులను చేనేత వస్త్రాలతో సన్మానం చేసి జనగామ అమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కృషిని అభినందించి సత్కరించారు మరియు ఈరోజు జనగామ జిల్లా ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి నిత్యవసర సరుకులు బియ్యం కూరగాయలు ఆర్థికంగా సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న కె.ఎల్.ఎన్ స్వామి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు మరింత తనవంతు సహకారం అందిస్తానని మంచి కార్యక్రమానికి తన వంతు భాగస్వాములు చేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీంను అభినందించారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రజలు యువత ప్రతి ఒక్కరూ సందర్భం ఏదైనా కానీ మీ గ్రామస్థాయి పట్టణ స్థాయి నియోజకవర్గస్థాయిలో ఒకే తాటిపైకి వచ్చి నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ బాల నరసయ్య అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పందుగ నరేష్, బింగి నరసింహులు, ఇల్లందుల ప్రవీణ్ ,తుంగ సతీష్, కుమ్మరి కుంట్ల హరికృష్ణ , ఎండి అఫ్రోజ్ ఉల్లంగులమణీ, ఎండి అజిత్, ఎండి అంజద్, బోట్ల సామ్సన్, కోలుకోండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# సేవా ధారలో అపారుడు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన కంబాల

హిందూ ధర్మ పరిరక్షణలో, ప్రజా సేవలో అగ్రగామి
గోకవరం జనాల మనసుల్లో చెరగని స్థానం



**సామాన్యుడి అస్త్రం గోకవరం.** తూర్పుగోదావరి జిల్లా గోకవరం ఈ ప్రాంతంలో "సాయం అంటే కంబాల సేవ అంటే కంబాల" అన్న మాట ఎందుకు పుట్టిందో తెలుసుకోవాలంటే కంబాల శ్రీనివాసరావు గారి అడుగుజాడల్లో ఒక్కసారైనా నడవాలి. ప్రజలు కోరితే కాదు ప్రజలు చెప్పక ముందే వినిపించని సమస్యలకైనా పరిష్కారం వెతికే వ్యక్తి ఆయన. హిందూ ధర్మ పరిరక్షణలో అగ్రగామి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడిగా, బీజేపీ నాయకుడిగా హిందూ సంప్రదాయాల కోసం, ఆలయాల అభివృద్ధి కోసం కంబాల గారు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. గోకవరం సహా పరిసర గ్రామాల్లో జరిగే ప్రతీ పూజ, ప్రతిష్ట, దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొనడం అలవాటు కాదు ఆయన ధర్మం. దేవాలయాల కోసం విరాళాలు, పూజా సామగ్రి అందజేయడం, గుడుల్లో జరిగే పనులకు ఆర్థికంగా తోడ్పడడం ు ఏది జరిగినా కంబాల గారు ముందుంటారు. ఆలయ సేవలో ముందుండే నాయకుడు చిన్న ఆలయాల్లోనైనా, పెద్ద గుడుల్లోనైనా అభివృద్ధి అవసరమని తెలిసిన వెంటనే: "నా వంతు నేను నిలుస్తాను" అని చెప్పి తన సహాయాన్ని అందజేయడం ఆయన ప్రత్యేకత. ప్రజల్లో గౌరవం పొందింది ఆయన హోదా వల్ల కాదు ఆయన హృదయంలో ఉన్న భక్తి వల్ల. కష్టం అంటే కంబాల ు ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో గోకవరం ప్రజల్లో ఒక మాట సాధారణం: "కష్టంలో ఉన్నామంటే కంబాల దగ్గరికి వెల్దాం. అక్కడే పరిష్కారం ఉంది." వైద్యం కావచ్చు, విద్య కావచ్చు, ఆర్థిక ఇబ్బంది కావచ్చు, అకాల మరణం వచ్చిన కుటుంబాల సాయం కావచ్చు ఎవరైనా సమస్య చెప్పగానే మొదటగా చేరుకునే నాయకుడు కంబాల శ్రీనివాసరావు. తనంతట తానే వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వెంటనే సాయం చేయడం ఏ రాజకీయ ప్రయోజనం లేకుండా, స్వార్థం లేకుండా అందించే సహాయం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర ప్రజల అభివృద్ధి కోసం ఆయన చేసే పని మాటల్లో చెప్పలేనిది. సేవ అంది ఉంచిన విధానం, మాట నిలబెట్టే తీరు, ఎవరైనా ఏ సమస్య చెప్పినా "నెరవేరుతుంది" అన్న నమ్మకం ు గోకవరం ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించాయి. "కంబాల ఉన్నంతవరకూ మా ఊరు బాగుంటుంది" అని ప్రజలు చెప్పటమే ఆయన సేవలకు ప్రశంస. గోకవరం గర్వించే నాయకుడు ు ప్రజల ఆశల ప్రతీక ఎప్పుడూ ముందుండి పని చేసే ధర్మవంతుడు ప్రజల కోసం సమయం పెట్టే మనసున్న దాత సేవలో ముందుండే ప్రజానాయకుడు స్వార్థం లేకుండా సహాయం చేసేవాడు ఈ లక్షణాలన్నీ కలిసినప్పుడు పుట్టేది ఒక నాయకుడే అతడు కంబాల శ్రీనివాసరావు.

# కూటమి ప్రభుత్వంతోనే సమస్యలు పరిష్కారం అంటూ, ప్రజలనుండి వినతులు స్వీకరిస్తున్న రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని ఆయన తెలిపారు. హుకుంపేట మండలం సంతారి, బుడ్డపుట్టి పంచాయతీలకు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అలాగే ముంచెంగిపోటు మండలం దారెల, కిలగాడ, వనవాసింగి, జోలపుట్ పంచాయతీలలో కూడా సిసి రోడ్లు నిర్మించాలని వినతులు అందాయి. దారేలా పంచాయతీ పరిధిలో కిలగడదారేలా, గానీడా వానబాసిం గితోంగికిట, పీఆర్ రోడ్తాలింబ వయా కుమారపుట్ వరకు బీటీ రోడ్లు వేయాలని విన్నవించారు. హుకుంపేట మండల కేంద్రంలో రైతుల కోసం నిల్వ కేంద్రం భవనం నిర్మించేందుకు సహకరించాలని కోరారు. తాజంగి కేజీబీవీ లో పనిచేస్తున్న ఏఎన్ఎం జీతాలను పెంచాలని, ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. సంతారి గ్రామ విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి సులభంగా సిసి రోడ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అనంతగిరి మండలం గరుగుబిల్లి వద్ద వంతెన నిర్మాణం చేయాలని, ముంజంగిపుట్ మండలం బరడ పంచాయతీ వన్రంగుల బీటీ రోడ్డునుంచి సులభంపూర్ వరకు బీటీ రోడ్డు వేయాలని, అలాగే డైనోజోల్ల కల్వర్టును నిర్మించాలని విన్నవించారు. రంగబోయిలు పంచాయతీ కొదం జులజరగదు వరకు మెటల్ రోడ్డు, కోదంజులరంగబోయిల చంపపుట్ వరకు బీటీ రోడ్డు, ఏనుగురై పంచాయతీ రావలపుట్ ఏనుగుల గ్రామం వరకు బీటీ రోడ్డు, రంగబోయిల పంచాయతీ జరగదు వరకు మట్టి రోడ్ల నిర్మాణం, కుమాడ పంచాయతీ తాడేపుట్ ముఖిపుట్ వరకు బీటీ రోడ్డు, మద్దెలబంధ సంత వీధి వరకు బీటీ రోడ్డు, ఏనుగురై పంచాయతీ మజ్జిగూడ కించైపూర్మినుములుపుట్ వరకు బీటీ రోడ్డు, జర్జుల పంచాయతీలో అమలగూడ గొర్రెలమెట్ట వరకు తారు రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరారు. ఉపాధ్యాయుల వినతులు కూడా స్వీకరణ ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు కూడా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారికి తమ సమస్యలను వినిపించారు. పాఠశాలలలో విద్యార్థుల సదుపాయాలు, బోధనా సామగ్రి లోపాలు, ఖాళీ పోస్టుల భర్తీ, రోడ్డు సౌకర్యం లేక పాఠశాలకు చేరడంలో ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలపై వారు వినతులు సమర్పించారు. చైర్మన్ వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను పరిశీలించి పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి బాకూర్ సర్పంచ్ బాకుర్ వెంకటరమణ, టిడిపి డివిజన్ నాయకులు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, మాజీ జడ్పిటిసి సుబ్బారావు, టిడిపి ప్రధాన కార్యదర్శి జగత్, వనమాసింగి సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వాసుదేవ్, ఎంపిటిసి కొమ్మురమ్మ కళావతి, మహిళా నాయకురాలు నిర్మల, బుజ్జిబాబు, అచ్చిబాబు, భూషణం రావు, జనసేన నాయకులు కోటి, చిన్ని, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ సుందరీకరణకు మరిన్ని నిధులు కేటాయిస్తాం ప్రణవ్



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** వాకింగ్ ట్రాక్, చిల్డ్రెన్ పార్క్ పనుల పరిశీలన నాణ్యతతో పనులు చేయాలని అధికారులకు సూచన హుజురాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం హుజురాబాద్ పట్టణానికి ఆనుకుని ఉన్న మోడల్ చెరువు సుందరీకరణలో భాగంగా నిర్మాణంలో ఉన్న చిల్డ్రెన్ పార్క్, వాకింగ్ ట్రాక్ పనులను గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చెరువును సందర్శించారు. తరువాత ప్రణవ్ మాట్లాడుతూ విశాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు ఇన్ని సంవత్సరాలు అభివృద్ధి లేక నిర్లక్ష్యానికి గురైందని, గతంలో "గొప్ప పరిపాలన" చేశామని చెప్పుకున్న నేతలు దీనిని ఎందుకు చూసుకోలేదో చెప్పాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి ?15 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. అందులో భాగంగా పిల్లల కోసం ఆడుకునే ప్రదేశాలు, ప్రజలకు వినోద సౌకర్యాలు అందించేలా నిధులు కేటాయించినట్లు తెలిపారు. చెరువుకు రావడానికే ఇబ్బందిగా ఉన్న పిచ్చిమొక్కలను కూడా గత పాలకులు తొలగించలేదని, ఇలాంటి నిర్లక్ష్యం ప్రజలకు నష్టం చేకూర్చిందని విమర్శించారు. మోడల్ చెరువుతో పాటు గంగోనికుంట కూడా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. గత పాలకులకు అభివృద్ధి కంటే బురద చల్లే రాజకీయాలే ముఖమని ప్రణవ్ తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీతారామచంద్రస్వామి ఆలయం పరిధిలోని వైన్ షాపులు తొలగించాలని వినతిపత్రం




**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిధిలోని వైన్ షాపులను తక్షణమే తొలగించాలని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు కరీంనగర్ అబ్కారీ సూపర్డెంట్ కు వినతిపత్రం సమర్పించారు. వైన్ షాపుల కారణంగా దర్శనానికి వచ్చే భక్తులు, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఆలయ ప్రాముఖ్యతకు నష్టం లేకుండా, కొత్త వైన్ షాపులను ఆలయ ప్రాంగణం నుండి దూరంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, ఆలయం చుట్టూ ఉన్న బెల్టు షాపులను తొలగించాలని ప్రజావాణి కలెక్టర్ ఆఫీస్‌లో ఫిర్యాదు దాఖలు అయ్యింది.

# కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి బీజేపీబీఆర్ఎస్ నేతల భారీ చేరికలు

స్థానిక ఎన్నికల సమయంలో, పార్టీలకు బిగ్ షాక్



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హన్మకొండ జిల్లా,కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతోంది. మంగళవారం గోపాలపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మామిడాల అశోక్ తన అనుచరులు 50 మందితో కలిసి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నారు. అదే కార్యక్రమంలో శనిగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేత బండి గణేష్ ముదిరాజ్ కూడా తన అనుచరులు 50 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆకట్టుకోవడంతోనే తమ నిర్ణయం అవలంబించినట్లు మామిడాల అశోక్, బండి గణేష్ వెల్లడించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ముఖ్యంగా సర్పంచ్ పదవులకు పోటీ చేయబోయే అభ్యర్థులు గెలిచేలా కట్టుబడి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝూన్సీ రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, తడక శ్రీకాంత్, చెరిపెల్లి రామచంద్రం, మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్, బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, కొండ రమేష్, ఆకినపల్లి బిక్షపతి, పుల్ల శోభన్, గడల కొమురెల్లి, పూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయం





సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) రైతులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. చొప్పదండి మండల రైతులతో కలిసి ఆయన గురువారం జమ్మికుంటలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం చేపడుతున్న కార్యకలాపాలపై శాస్త్రవేత్తలు ఇచ్చిన వివరణను తెలుసుకున్నారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి 1483 మంది రైతుల పొలాల్లో సహజ వ్యవసాయం ఆచరణలో ఉందని, రానున్న రెండేళ్లలో కేవీకే పరిధిలో 10 వేల ఎకరాల్లో, 6000 మంది రైతులతో సహజ సిద్ధ వ్యవసాయం విస్తరింపజేయనున్నట్టు తెలిపారు. ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గి రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు ఆదాయం పెరగడమే లక్ష్యమని వివరించారు. రసాయన గ్రోత్ ప్రమోటర్లకు బదులుగా చేపల వ్యర్థాలు, మజ్జిగ, బెల్లం మిశ్రమంతో తయారు చేసిన సహజ గ్రోత్ ప్రమోటర్‌ను క్షేత్ర స్థాయిలో ఉపయోగించి మంచి ఫలితాలు సాధిస్తున్నట్టు తెలిపారు. గోమూత్రం సులభంగా సేకరించేందుకు కేంద్రములో నిర్మించిన పశువుల షెడ్డు, గోమూత్రం నిల్వ ట్యాంకులను రైతులకు చూపించారు. సహజ గ్రోత్ ప్రమోటర్, కీటకనాశినిగా గోమూత్రాన్ని విజయవంతంగా వినియోగి స్తున్నట్టు తెలిపారు. ప్రతి ఏడాది రైతులకు, వ్యవసాయ విస్తరణ సిబ్బందికి శిక్షణలు ఇస్తూ సమర్థ వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేస్తున్నట్టు సీనియర్ శాస్త్రవేత్త వేంపటేశ్వరరావు వివరించారు. కేవీకే పరిధిలోని పలువురు రైతులు జాతీయ అవార్డులు అందుకోవడం పట్ల కృష్ణారెడ్డి అభినందించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర వ్యవసాయ బడ్జెట్ ఆరు రెట్లు పెరిగిందని, పంట సేకరణ ధరలు రెట్టింపు చేశారని, ఎరువుల అంతర్జాతీయ ధరలు పెరిగినా రైతులపై భారం పడకుండా సబ్సిడీని మూడు రెట్లు పెంచిందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రైతులు కేవీకే అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే మత్స్య విభాగ శాస్త్రవేత్త జి. ప్రభాకర్, ప్రోగ్రాం అసిస్టెంట్ సుప్రజ, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములుగూరి సమ్మిరెడ్డి, రైతులు మొగిలి మహేష్, రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, కాయిత సాయి తదితరులు పాల్గొన్నారు

# రామభద్ర స్వామి సాక్షిగా చెక్ డ్యాం పై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు..ప్రణవ్..



**సామాన్యుడి అస్త్రజమ్మికుంట:** కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి. ఇసుక దందా,క్వారీలు మొదలు పెట్టింది ఎవరు?అధికారంలో ఉన్నప్పుడు మానేరును బీఆర్ఎస్ నాయకులు చెర పట్టారు. హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామాకు తీసుకొచ్చాడు కౌశిక్ రెడ్డి. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం. కాంక్రీట్ కు,గుండు రాయికి తేడా తెలవని వ్యక్తి కౌశిక్ రెడ్డి. అబద్ధాల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డ్ ఇవ్వొచ్చు. తనుగుల పరిధిలోని శంభునిపల్లి -గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతుందనీ మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పూర్తిస్థాయి నివేదికరాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్టు ప్రజాధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసిన ఊరుకోమని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని,వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని, ఒకవేళ చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయి కదా చిన్న పటాకా పేలిస్తేనే చల్లాచదరవుతాయనీ అలాంటిది ఇంత పెద్ద చెక్ డ్యాం పేల్చారని ఆరోపణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వాటి ఆనవాళ్లు చూపించడం లేదని అన్నారు.కరీంనగర్ వేదికగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విసిరిన సవాల్ కు కౌశిక్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదమని కాంక్రీట్ కి,గుండు రాయికి తేడా తెలవని కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటనీ,చెక్ డ్యాం పేల్చారు అంటున్న బీఆర్ఎస్ నాయకులు కాంక్రీట్ లో జిలేటిన్ స్టిక్స్ పెడతారా లేదా కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండరాలలో పెడతారా అని ప్రశ్నించారు?గతంలో మేము పరిశీలించినప్పుడు అక్కడ ఇలాంటి ఆనవాళ్లు ఏం కనబడలేదని,యధాస్థితిలో ఇల్లు నిర్మించేటప్పుడు కానీ చెక్ డ్యాం కట్టేటప్పుడు కానీ కింద రాళ్లు వేసి కడతారో అలాగే సమాంతరంగా రాళ్లు ఉన్నాయని,కౌశిక్ రెడ్డి మెదడు సరిగా పనిచేయదని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.నాసిరకమైన నిర్మాణం, కమీషన్ల కక్కుర్తి కోసం నిర్మాణాలు చేపట్టడం ద్వారానే ఇలాంటి నష్టం జరిగిందని,ఇసుకపై నిర్మాణం చేపట్టడం వలన ఇంతటి అనార్థం జరిగిందని,గతంలో 2022 లో కూడా ఈ చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని దీంతోపాటు విలాసాగర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి,పెద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్ డ్యాములు ఆనాడు కూలిపోయాయని అన్నారు.

**నీటి పారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఇదేనా హరీష్ రావు ప్రణవ్..**

ఐదేళ్లపాటు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాయలో పడ్డారని అందుకే హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామా వరకు కౌశిక్ రెడ్డి తీసుకొచ్చారని ప్రణవ్ అన్నారు.హరీష్ రావుతో పాటు అక్కడ ఉన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి కూడా ఈ విషయంపై అవగాహన ఉందని అందుకే అక్కడ ఏం మాట్లాడలేదని అన్నారు.గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు.మరోవైపు కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు చేస్తాడని,అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు సుంకరి రమేష్,పరశు రామ్,మహిళా అధ్యక్షురాళ్ళు రేణుక,స్వప్న,సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి, ఆరుకాల వీరేశలింగం,పొనగంటి మల్లయ్య ,దేశినీ కోఠి, సదానందం, శివ,సలీం,శ్రీను,రామస్వామి మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మియాపూర్ జిల్లా ప్రజా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎన్ సి సి దినోత్సవం





**అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఎన్ సి సి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. గాంధీ మాట్లాడుతూ ఎన్ సి సి యొక్క ప్రధాన లక్ష్యం విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అని పేర్కొన్నారు. స్వతంత్రం అనంతరం భారతదేశ అవసరాల నేపథ్యంలో పుట్టుకొచ్చిన ఎన్ సి సి , నేడు దేశంలోని 780 జిల్లాల్లో 713 జిల్లాలకు విస్తరించిన ప్రపంచంలోని అతిపెద్ద యూనిఫాం ధరించిన యువజన సంస్థగా ఎదిగిందని తెలిపారు. విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ, డ్రిల్, అస్త్ర వినియోగం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే, విద్యార్థుల మానసిక మరియు శారీరక ఆరోగ్య అభివృద్ధికి ప్రతి పాఠశాలలో యోగ, కరాటే వంటి కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందిని ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుందర చేసిన సేవలను ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం ఎన్ సి సి ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ,మండల విద్యాధికారి వెంకటయ్య ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులతో పాటు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వసుంధర , ఎంపీపీ ప్రధానోపాధ్యాయులు యూసఫ్, ఉపాధ్యాయులు మదన్ మోహన్, బాల్ రెడ్డి, వీణ, శ్రీలక్ష్మి, ఎన్సీసీ ఇంచార్జ్ హిమబిందు,నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా, జాఖీర్, వెంకటేశ్వరరావు, సుప్రజ, చంద్రకళ, జ్యోతి, నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య, రాజేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పైల్స్ వ్యాధిగ్రస్తులు నిర్భయంగా డాక్టర్లను సంప్రదించాలి






**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** పైల్స్ వ్యాధి బాధపడుతున్న వారు సిగ్గు, బిడియంతో కాకుండా నిర్భయంగా వైద్యులను సంప్రదించాలని కూరపాటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్ సూచించారు. గురువారం ప్రపంచ పైల్స్ దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్‌కు పైల్స్‌పై అవగాహన కల్పించారు. పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతప్పు ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం ఏర్పడి, దానివల్ల పైల్స్ వ్యాధి వస్తుందని అన్నారు. ఈ వ్యాధి వచ్చినవారు ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే సులభంగా నయం అవుతుందని పేర్కొన్నారు. సిగ్గు కారణంగా బాధను దాచిపెట్టడం వల్ల సమస్యలు తీవ్రమై ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ రామలింగారెడ్డి, బీసీఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, క్యాస ఉపేందర్, మార్త రవీందర్, ఆడెపు సూర్యం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులుజీహెచ్ఎంసీ సమన్వయ సమావేశం



**అస్త్రం శేరిలింగంపల్లి:** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి చార్మినార్ జోన్ల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో జరిగింది.ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా. గజరావు భూపాల్, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ హేమంత్ భోర?డే, జాయింట్ కమిషనర్ వి. ప్రశాంతి, ప్రాజెక్ట్ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ సమస్య, పాదచారుల భద్రత, నీటిముంపు సమస్యలు, రోడ్ల అభివృద్ధి, సిగ్నల్ వ్యవస్థల మెరుగుదలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రధాన జంక్షన్ల వద్ద అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, ఫుట్‌పాత్‌లు నిర్మించడం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయడం, డ్రైనేజి వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు.అలాగే పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్లు, రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే కెఎన్ఆర్ ప్రాజెక్టుల కారణంగా ఐఐటి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీలు రంజన్ రతన్ కుమార్, ఏసీపీలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**అస్త్రం, శేరిలింగంపల్లి:** నియోజకవర్గంలో అత్యవసర వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.3 లక్షల ఆర్థిక సహాయ పత్రాలను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని అన్నారు. ఆపదలో ఉన్నవారికి సీఎం ఫండ్ నిజమైన ఆపన్నహస్తం" అని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారని అన్నారు.చందానగర్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీకి చెందిన సుదర్శన్‌కు అత్యవసర వైద్య చికిత్స కోసం రూ.1,50,000/- మంజూరు,ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండకు చెందిన సీతకు వైద్య చికిత్స నిమిత్తం రూ.1,50,000/- మంజూరు.సీఎం సహాయ నిధి అనారోగ్యం, ఆర్థిక కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కలిగిస్తున్నదని గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, జిల్లా గణేష్, నరేష్, చిరుమర్తి రాజు, మంజుల, పద్మ, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ ల్యాండ్‌పై అక్రమ భవనం అధికారుల మౌనం



అస్త్రం, శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి పరిధిలో ప్రభుత్వ భూములపై అక్రమాల జోరు పెరిగిపోతుంది. స్థానికుల కళ్ల ముందే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొంతమంది బిల్డర్లు కలిసి ప్రభుత్వ అసైన్డ్ ల్యాండుపై బౌలా అంతస్తులు కడుతుంటే సంబంధిత శాఖల అధికారులు మాత్రం కళ్లుమూసుకొని నిశ్శబ్దంగా చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


కానా మేట్ సర్వే నెంబర్ 41/12, 41/13లలోని ప్లాట్ నెంబర్ 7, 8, 9లపై సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్ ఉంది. అయితే అదే భూమిలో అక్రమంగా మూడు ఫ్లోర్లు నిర్మాణం చేసి ఇప్పటికే స్లాబ్‌లు కూడా వేసేశారు. బల్దియా అధికారులకు పలు మార్లు పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదంటూ వాపోయారు. మీరైనా పట్టించుకోని తగు చర్యలు తీసుకోగలరు. లేనియడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు అంటున్నారు.

**ప్రభుత్వ భూముల్లో బోల్డంత నిర్మాణం.. అధికారులు బోధపడదా?**

అప్పటిలో ప్రభుత్వ భూమి కబ్జానైనా, ప్రభుత్వ భూమిలో కట్టడమైనా జరిగితే కేసులు బుక్ అయ్యేవి. కానీ ఇప్పుడు కళ్ల ముందే మూడు అంతస్తులు కడితే కూడా ఎవ్వరూ అడగకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనానికి దారి తీస్తోంది. ప్రభుత్వ భూముల్లో ఇలా బిల్డర్లు కబ్జాలు చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారు? ఎవరికి లాభం కోసం ఇలా జరుగుతోంది?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**తహసిల్దార్‌కు వినతి.. తక్షణ చర్య కోరిన స్థానికుడు**

ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని%ౌ% శేరిలింగంపల్లి తహసిల్దార్ని స్థానికుల తరపున సయ్యద్ కరీం సహా పలువురు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించకపోతే%ౌ% పెద్ద ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సయ్యద్ కరీం మాట్లాడుతు ఇది ప్రభుత్వ భూమి. దీనిపై ఎవరికీ హక్కు లేదు. వెంటనే చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం, ఆందోళనలు మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేస్తున్నారు.




# జుక్కల్‌కు సాగు నీరు కోసం పోరాటం

**కామారెడ్డి :** జుక్కల్ నియోజకవర్గానికి సాగు నీరు ఇచ్చే వ్యవస్థ చాలా తక్కువగా ఉంది. ఇక్కడ నిజాం సాగర్ ఉన్నప్పటికీ దాని ద్వారా జుక్కల్ కు ప్రయోజనం లేని పరిస్థితి వుందని ఎమ్మెల్సీ కవిల అన్నారు. జుక్కల్ లో చెరువుల ద్వారా 22 వేల ఎకరాలు, కైలాస్ నాలా ద్వారా 9 వేల ఎకరాలు సాగు అవుతోంది. మహారాష్ట్ర తో పంచాయతీ కారణంగా లెండి ప్రాజెక్ట్ ఏళ్ల తరబడి పూర్తి కాకుండా ఉంది. జుక్కల్ లో 40 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని నాగమడుగు లిఫ్ట్ ప్లాన్ చేశారు. మంజీర నది నుంచి మనం నీటిని ఎత్తిపోసుకోవాలి. అందుకోసం దాదాపు 2 వందల ఎకరాలపై పైగా భూ సేకరణ అవసరం. అయితే పంప్ హౌస్ కు కావాల్సిన 12 ఎకరాలు మాత్రమే సేకరించారు. కరకట్ట, చెక్ డ్యామ్ కోసం 200 ఎకరాల భూ సేకరణ అవసరమైతే గుంట కూడా సేకరించలేదు. పైగా రాళ్లు అడ్డం పెట్టి నిర్మాణాలు మొదలు పెట్టారని అన్నారు. దీంతో ఇక్కడి మూడు గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. పైగా తమకు నీళ్లు రావని కూడా ఇక్కడి ప్రజలు భయపడుతున్నారు. ప్రభుత్వం దీనికి సంబంధించి పూర్తి వివరాలతో డీపీఆర్ ఉంచాలి. ఏయే గ్రామాలు ముంపునకు గురవుతాయో స్పష్టంగా చెప్పాల్సిన అవసరముంది. అంతకుముందు ఉన్న ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా డీపీఆర్ సిద్ధం చేయలేదు. గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ పని చేయాలి. వడ్డెపల్లి పంప్ హౌస్ పనులను ఏళ్లుగా పెండింగ్ పెట్టారు. మా కార్యక్రమం ఉందని తెలిసి రెండు రోజుల క్రితమే క్లీన్ చేసి మోటార్లు ఆన్ చేశారు. అంతకుముందు పూర్తిగా పంప్ హౌస్ లను బంద్ పెట్టిన పరిస్థితి. పనుల పేరు చెప్పి హేవీ వెహికల్స్ వస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది రైతులు ప్రాజెక్ట్ కారణంగా అర, పావు ఎకరం భూమి కోల్పోతున్నారు. కలెక్టర్ ఇక్కడకు వచ్చి రైతుల బాధను చూడాలి. వారికి ఏం నష్ట పరిహారం ఇస్తారో చెప్పాల్సి ఉందని అన్నారు. గతంలో ఎకరానికి రూ. 17 లక్షలు ఇచ్చారు. కానీ ఇప్పుడు ధరలు పెరిగాయి. ఐతే ఎకరానికి ఎకరం ఇవ్వండి, లేదా ఎకరానికి రూ. 50 లక్షలు ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. దాదాపు రూ. 430 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ కు ఇప్పటి వరకు మూడో వంతు నిధులు కూడా ఇవ్వలేదు. ఆగమాగం నిధులు కేటాయిస్తూ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారు. ఇలా అయితే ప్రాజెక్ట్ పూర్తి కావటానికి ఇంకా చాలా సంవత్సరాలు పట్టే పరిస్థితి ఉంది. ఈ సమస్యను మేము ఇక్కడితో వదిలిపెట్టం. కచ్చితంగా ఫాలో అప్ చేస్తాం. కలెక్టర్ ని, ఇరిగేషన్ అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం. అవసరమైతే రైతులతో కలిసి ఇరిగేషన్ మంత్రి ముందు ఆందోళన చేస్తామని అన్నారు.



# ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరి

**కరీంనగర్ :** టీఎన్జీవో భవన్ లో మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు. జిల్లాలోని మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ టీఎన్జీవో సంఘ భవనంలో ఎన్జీవోల సంఘం, జిల్లా వైద్యారోగ్య శాఖ సంయుక్త అధ్వర్యంలో ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. సుమారు 50 వేల రూపాయలు విలువచేసే 45 రకాల పరీక్షలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఈ పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా కూడా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే టీఎన్జీవో భవన్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతాయని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో భాగంగా టీఎన్జీవో భవన్లో 300 మంది అంగన్వాడీ సిబ్బంది సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందితోపాటు అపోలో రీచ్, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు ఈ సేవలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సనా, ఉమా శ్రీ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్షణ్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ, స్వరూపా, లక్ష్మి బాగ్యలక్ష్మి ఉర్మిళ అస్గర్ అలీ గోవిందాపతి శ్రీనివాస్ వాస్తవి గౌడ్ కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గౌలిదొడ్డిలో రాజ్యాంగ దినోత్సవం






**అస్త్రం, గచ్చిబౌ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గౌలిదొడ్డి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టి.అంజయ్య అధ్యక్షత వహించారు.

**రాజ్యాంగ ప్రాధాన్యంపై వివరాలు:**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎ. నాగేశ్వరరావు మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారు. ఇదే రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. గతంలో దీనిని నేషనల్ లా డేగా జరిపేవారు. 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా అధికారికంగా రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించారు" అని తెలిపారు.డ్రాఫ్టింగ్ కమిటీ వివరాలు చెబుతూ డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీలో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, గోపాలస్వామి, మున్షి, మహమ్మద్ సాజుల్లా, మిట్టల్, ఖైతాన్ లు సభ్యులుగా పనిచేశారు. రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాలు పదకొండు నెలలు పద్దెనిమిది రోజులు పట్టింది. అప్పట్లో దీనికి రూ.64 లక్షలు ఖర్చయ్యాయి" అని చెప్పారు.

**రాష్ట్ర నిర్మాణ వ్యవస్థ వివరాలు**

"రాజ్యాంగం మొదట 395 ఆర్టికల్స్, 22 భాగాలు, 8 షెడ్యూల్స్‌తో ప్రారంభమైంది. ప్రస్తుతం ఇవి 448 ఆర్టికల్స్, 25 భాగాలు, 18 షెడ్యూల్స్ గా పెరిగాయి. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే పెద్దది. అలాగే ఎక్కువ మార్పులు పొందిన రాజ్యాంగం కూడా మనదే" అని వివరించారు. న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ పాత్రలను వివరించిన ఆయన మూడు వ్యవస్థలన్నీ రాజ్యాంగానికి లోబడి పనిచేస్తాయి. వీటన్నింటికంటే రాజ్యాంగమే సుప్రీం" అని అన్నారు. ఆచార్య నాగేశ్వరరావు విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను పఠింపజేశారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు బసవయ్య, సత్యనారాయణ, లింగయ్య, బిక్షమయ్య, కిషోర్, అంజి, డాక్టర్ లింగరాజు, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి వంశీ కి ప్రోటోకాల్ పాటించాలి

**పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువకుడు అతనిని ప్రోత్సహించాల్సిన నాయకులు, ఎందుకు దూరం పెడుతున్నారు. అతనిని పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ఓటు వేసి గెలిపించుకున్నారు.. మీరు దయ తలిస్తే గెలవలేదని అన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ ను విస్మరించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. పదేపదే ఎంపీ విషయంలో అధికారులు ప్రోటోకాల్ ను ఎందుకు విస్మరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.. ఎంపీ వంశీ కృష్ణను చిన్నచూపు చూస్తే సహించేది లేదు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. కాక వెంకట స్వామి మనువడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ మచ్చలేని నాయకుడు. దళిత ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఎస్టిపి ప్లాంట్ వద్దు

**మేడ్చల్ :** ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఉప్పల్ హిల్స్ ప్రాంతంలో నిర్మించాలని ఆలోచిస్తున్నటువంటి ఎస్టిపి ప్లాంట్ స్థల ఎంపికలోనే అక్రమం జరిగిందని మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కుర్మానగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మించవద్దని కాలనీవాసులతో ఆయన ర్యాలీ నిర్వహించారు. నిర్మిస్తున్న ప్లాంట్ వద్దకు వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద మురికి నీరును శుద్ధి చేయాలని, చెరువు నీటిని కూడా శుద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులతో కొన్ని వందల కోట్లను హైదరాబాద్కు ఇవ్వడం జరిగింది. ఆ పథకంలో భాగంగా నల్లచెరువు క్రింద ఒక ఎస్ టి పి ఉంది. దానికి కెపాసిటీని పెంచే అవకాశం ఉన్నప్పటికీ సంబంధం లేనటువంటి మరొక ఎస్టిపిని నిర్మించి కురుమా నగర్ , ఉప్పల్ హిల్స్, లక్ష్మి నగర్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లుగా భావిస్తూ, మరొక ఎస్ టి పి ప్లాంట్ ను తీసుకువచ్చి ఇక్కడ నిర్మించడం అంటే ఇది ఒక సాంకేతిక పరమైన తప్పిదమని అన్నారు. నేను ఒక ఇంజనీర్గా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఎక్కడైనా ఏ రాష్ట్రంలో అయినా సరే చెరువుల, కాలువల పైన ఎస్టిపిల నిర్మాణం జరుగుతుంది. ఆ చెరువు ,కాలువలో పారే నీటి నీ శుద్ధి చేసి పంపడమే ఈ ఎస్ టి పి ల పని అన్నారు. శాంతియుతంగా కొనసాగుతున్న ధర్నా, మా అభిప్రాయాన్ని తెలియజేసే నిరసన దీనికి అందరూ సహకరించాలి. ఎక్కడినుంచో పారే నీటిని పైపుల ద్వారా ఇక్కడ తీసుకువచ్చి శుద్ధి చేయడం అంటే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అన్నారు. తక్షణమే ఈ ప్లాంట్ నిర్మించే స్థలాన్ని మార్చాలని కోరారు.

## ఇండస్ట్రియల్ పాలసీపై అసత్య ప్రచారం

**హైదరాబాద్ :** ఇండస్ట్రియల్ పాలసీపై అసత్య ప్రచారం చేస్తున్నారు. పొల్యూషన్ ఫ్రీ చేయడమే పాలసీ లక్ష్యం. పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మేం తెచ్చింది పారదర్శకమైన పాలసీ. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి మేం తెచ్చిన పాలసీ అర్థం కాలేదు. ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకి పంపాలని డిమాండ్ ఉంది. ఇది మేం కొత్తగా తెచ్చిన పాలసీ కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు. పాలసీ మార్చేది లేదని అన్నారు.

# రజినీకాంత్‌తో వన్స్‌మోర్.. జైలర్ 2లో మరో స్టార్ యాక్టర్!



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. తాజాగా మరో క్రేజీ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సారి మరో స్టార్ యాక్టర్ తలైవా టీంతో జాయిన్ కాబోతున్నాడట. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న మక్కళ్ సెల్వన్ విజయ్ సేతుపతి. జైలర్ 2 ప్రస్తుతం గోవాలో షూటింగ్ జరుపుకుంటుండగా.. ఈ షెడ్యూల్‌లో విజయ్ సేతుపతిపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. తలైవా, విజయ్ సేతుపతి ఇప్పటికే పేటా సినిమాలో నటించారని తెలిసిందే. ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవు తుందన్న వార్తలపై అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. జైలర్ 2పై అంచనాలు మాత్రం మరింత పెరిగిపోతున్నాయి. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే.





# అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్' ట్రైలర్ విడుదల

మలయాళీ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్ 'లాక్‌డౌన్'. ఈ సినిమాకు ఏ. ఆర్. జీవా దర్శకత్వం వహించగా.. లైకా ప్రొడక్షన్ నిర్మిస్తుంది. ఇప్పటికే అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా థియేటర్‌లలో విడుదల కాబోతుంది. తాజాగా ఈ సినిమాను డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే కరోనా మహామ్మారి వలన ఇండియాలో లాక్‌డౌన్ పడిన అనంతరం జరిగిన పరిస్థితులు ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. అనుపమ పరమేశ్వరన్ ఇందులో 'అనిత' అనే పాత్రను పోషిస్తోంది.

# యూట్యూబ్‌లో దూసుకెళ్తున్న 'బిగ్‌బాస్' ఫేం నిఖిల్ పాట

యూట్యూబ్‌లో ప్రస్తుతం ప్రైవేట్ సాంగ్స్ హవా నడుస్తోంది. ఈ క్రమంలో ఓ మెలోడీ గీతాన్ని వదిలి అందరి దృష్టిని ఆకర్షించారు. 'తేనెల వానలా' అంటూ సాగే తెలుగు రొమాంటిక్ మెలోడీ గీతాన్ని నవంబర్ 20న వదిలారు. ప్రాచి, నిఖిల్ కలిసి ఈ మెలోడీ గీతాన్ని వీక్షకులకు నచ్చేలా, మెచ్చేలా మలిచారు. ఈ పాట విజువల్‌గా అద్భుతంగా ఉండటమే కాకుండా వినసొంపుగానూ ఉండి శ్రోతల్ని మెప్పిస్తోంది. కార్వార్, గోవాలోని అద్భుతమైన ప్రకృతి అందాల నడుమ, జలపాతాలు, పచ్చని తీరప్రాంతాల్లోని విజువల్స్‌ను చూపిస్తూ కట్టి పడేశారు. ఈ పాటలో ప్రాచి తెహ్లాన్ ఎంతో అందంగా కనిపించారు. నిఖిల్ లుక్స్, డ్యాన్స్, స్క్రీన్ ప్రజెన్స్‌తో పాటకు మరింత స్పెషల్ అట్రాక్షన్ తీసుకు వచ్చినట్టు అయింది. 'తేనెల వానలా' పాటను జీ మ్యూజిక్ నిర్మించింది. ఆ సంస్థ యూట్యూబ్ ఛానెల్‌లోనే ఈ పాట ప్రసారం అవుతోంది. వీహ అద్భుతమైన గానం, హృదయాన్ని హత్తుకునేలా చరణ్ అర్జున్ ఇచ్చి బాణీ, సాహిత్యం ఈ పాటను అందరికీ మరింత చేరువ చేసింది. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది.

# టీమిండియా ఓటమికి ఆ రెండే కారణాలు..!

## హెడ్‌కోచ్ గంభీర్‌కు మద్దతు ప్రకటించిన సునీల్ గవాస్కర్..

భారత టెస్ట్ క్రికెట్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. గతేడాది న్యూజిలాండ్ క్లీన్‌స్వీప్ చేసిన విషం తెలిసిందే. తాజాగా దక్షిణాఫ్రికాపై 2-0 తేడాతో వైట్‌వాష్‌కు గురైంది. ఈ క్రమంలో టీమిండియా, హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో టీమిండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పందించారు. టెస్ట్ సిరీస్‌లలో ప్రత్యర్థి జట్లు భారత్ కంటే మెరుగ్గా కష్టపడ్డాయని.. ఫలితంగా ప్రయోజనం పొందాయన్నారు. ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు భారత పరిస్థితులకు అనుగుణంగా తమను తాము ముందే సిద్ధం చేసుకున్నాయని, దాంతో రాణించాయన్నారు. భారత్‌కు రాక ముందు న్యూజిలాండ్ శ్రీలంకలో ఆడిందని.. అక్కడి పిచ్‌లు, వాతావరణం వారికి ఉపయోగపడిందన్నారు. దక్షిణాఫ్రికా ఏ జట్టు భారత్‌లో ఇండియా-ఏతో మ్యాచ్ ఆడిందని.. ఇందులోని ఆటగాళ్లకు ఇక్కడి పరిస్థితుల గురించి తెలిసిందన్నారు. భారత జట్టు ఓటమికి ప్రధాన కారణం అదేనన్నారు. భారత జట్టును రెండు ఫార్మాట్ల మధ్య పదే పదే తిప్పడం వల్ల ఆటగాళ్లలో అలసట పెరుగుతోందన్నారు. టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన సన్నద్ధత పొందకుండా నిరోధించబడుతుందన్నారు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడిన సమయంలో వన్డే సిరీస్ అవసరం లేదని.. ఎదుకంటే 2027లో వన్డే ప్రపంచకప్ జరుగుతుందన్నారు.



అయినా భారత్ షెడ్యూల్‌ను ఫాలో కావాల్సి వచ్చిందన్నారు. ఇవన్నీ మార్కెట్ శక్తులన్ని.. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మార్కెట్ అని.. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జట్లు టీమిండియాను ఆహ్వానిస్తాయన్నారు. అలా చేయడం వల్ల టెస్ట్ క్రికెట్ కోసం సన్నద్ధతపై ప్రభావం చూపుతుందన్నారు. భారత్ డొమెస్టిక్ సీజన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆస్ట్రేలియా డొమెస్టిక్ సీజన్‌లో పర్యటనకు వెళ్లదని.. మనం సైతం అలా విదేశాలకు వెళ్లకూడదన్నారు. 2026లో %u%20 ప్రపంచ కప్ భారత్‌లో జరుగనుందని..

ఇకపై భారత్ దృష్టి వైట్‌బాల్ క్రికెట్‌పైకి మళ్లుతుందన్నారు. టెస్టుల్లో వరుస ఓటముల నేపథ్యంలో గంభీర్‌పై వస్తున్న విమర్శల సైతం సునీల్ గవాస్కర్ స్పందించారు. హెడ్‌కోచ్‌కు మద్దతుగా నిలిచారు. ఓటమికి కోచ్‌ను బాధ్యుడిని చేయడం అన్యాయమన్నారు. కోచ్ కోవలం జట్టును సిద్ధం చేయగల డని.. తన అనుభవంతో ఆటగాళ్లకు కేవలం సలహాలు మాత్రమే ఇవ్వగలడని.. మైదానంలో రాణించాల్సింది ఆటగాళ్లేనన్నారు. గంభీర్‌ను బాధ్యుడిని చేయాలని అడుగుతున్న వారికి తాను ఒకటే ప్రశ్న అడుగుతున్నానని.. గంభీర్ కోచింగ్‌లో భారత్ చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ గెలిచినప్పుడు మీరేం చేశారని నిలదీశారు. అప్పుడు గంభీర్‌కు జీవితకాలం కాంట్రాక్ట్ ఇవ్వాలని అడిగారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. జట్టు ఓడిపోయినప్పుడు కోచ్‌ను తప్పుపట్టడం అలవాటుగా మారిందని గవాస్కర్ మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. భారత జట్టు దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచుల వన్డే, ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ఆడనున్నది.

# చరిత్ర సృష్టించిన సౌతాఫ్రికా.. ప్రపంచంలోనే తొలి జట్టుగా రికార్డు

భారత గడ్డపై సౌతాఫ్రికా క్రికెట్ జట్టు సత్తా చాటింది. స్వదేశంలో టీమిండియాను టెస్టుల్లో 2-0తో వైట్‌వాష్ చేసింది. ఇరవై ఐదేళ్ల క్రితం నాటి ఫలితాన్ని పునరావృతం చేసి రెండోసారి ఈ ఘనత సాధించింది. ఈ క్రమంలోనే సౌతాఫ్రికా ఓ ప్రపంచ రికార్డు తన ఖాతాలో వేసుకుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్లో విజేతగా నిలిచి ఐసీసీ 'గద'ను గెలుచుకున్న సౌతాఫ్రికా.. డబ్ల్యూటీసీ తాజా సీజన్‌లోనూ సత్తా చాటుతోంది. ముఖ్యంగా ఆసియాలో ఈ ఏడాది తొలుత పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకున్న సఫారీలు.. అనూహ్య రీతిలో టీమిండియాను 2-0తో క్లీన్‌స్వీప్ చేశారు.

**408 పరుగుల భారీ తేడాతో**

రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టులో ముప్పై పరుగుల తేడాతో భారత్‌పై గెలిచిన సౌతాఫ్రికా.. గువాహటిలో చరిత్ర సృష్టించింది. తొలిసారి టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యం ఇచ్చిన బర్సపరా స్టేడియంలో ఆద్యంత ఆధిపత్యం కనబరిచి.. టీమిండియాను ఏకంగా 408 పరుగుల భారీ తేడాతో చిత్తు చిత్తుగా ఓడించింది.



**తొలి జట్టుగా చరిత్ర**

తద్వారా ప్రపంచంలో ఇంత వరకు ఏ జట్టుకు సాధ్యం కాని ఘనతను సౌతాఫ్రికా తన ఖాతాలో వేసుకుంది. టెస్టుల్లో భారత్‌పై 400 పైచిలుకు పరుగుల తేడాతో గెలిచిన తొలి జట్టుగా చరిత్ర లిఖించింది. గతంలో ఆస్ట్రేలియా నాగ్‌పూర్ వేదికగా టీమిండియాపై 342 పరుగుల తేడాతో గెలవగా.. సౌతాఫ్రికా ఇప్పుడు ఆ రికార్డును బద్దలు కొట్టింది. కాగా టీమిండియాను వైట్‌వాష్ చేయడంలో సౌతాఫ్రికా బౌలర్లది కీలక పాత్ర. పేసర్ మార్కో యాన్సెన్ రెండో టెస్టులో సత్తా చాటి ప్లేయర్‌గా నిలవగా.. సఫారీ పేసర్ సైమన్ హార్మర్ రెండు మ్యాచ్‌లలో కలిపి మొత్తంగా 17 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.

స్పోర్ట్స్

# బీసీసీఐ కీలక ప్రకటన



మహిళల ప్రీమియర్ లీగ్-2026 సీజన్‌కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక ప్రకటన చేసింది. తాజా ఎడిషన్‌లో నవీ ముంబై, వడోదరలను ఈ మెగా ఈవెంట్ వేదికలుగా ఖరారు చేసినట్లు తెలిపింది. అదే విధంగా.. జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 మధ్య డబ్ల్యూపీఎల్ నాలుగో ఎడిషన్ నిర్వహిస్తామని వెల్లడించింది. డబ్ల్యూపీఎల్-2026 మెగా వేలం సందర్భంగా లీగ్ చైర్మన్ జయేశ్ జార్జ్ గురువారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. న్యూఢిల్లీ వేదికగా మెగా వేలం మొదలుకాగా.. ఐదు ఫ్రాంచైజీలు తమకు కావాల్సిన ప్లేయర్ల కోసం పోటీపడుతున్నాయి. ముంబై ఇండియన్స్‌కు రెండుసార్లు టైటిల్ అందించిన భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా వేలంలో కూర్చోవడం విశేషం. ఇదిలా ఉంటే.. డబ్ల్యూపీఎల్ 2023లో మొదలై ఇప్పటికి మూడు సీజన్లు పూర్తిగా డబ్ల్యూపీఎల్ తొలి చాంపియన్‌గా ముంబై నిలిచింది. ఆ మరుసటి ఏడాది రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్ స్మృతి మంధాన ట్రోఫీ అందించింది. ఈ ఫ్రాంచైజీకి ఇదే తొలి టైటిల్. ఇక ఈ ఏడాది హర్మన్ మరోసారి తన సారథ్యంతో ముంబైని విజేతగా నిలిపింది. కాగా డబ్ల్యూపీఎల్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పాల్గొంటున్నాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.